*సహజసిద్ధమైన షాపింగ్ అనుభవాలను అందించేందుకు వాయిస్ అసిస్టెంట్‌ను పరిచయం చేసిన ఫ్లిప్‌కార్ట్*

హిందీ మరియు ఆంగ్ల భాషలలో నూతన వాయిస్ అసిస్టెంట్‌ను పరిచయం చేశారు. ఫ్లిప్‌కార్ట్ యొక్క గ్రోసరీ స్టోర్, సూపర్ మార్ట్‌లపై లభ్యం.

బెంగళూరు, జూన్09,2020 ః భారతదేశంలో స్వదేశీయంగా అభివృద్ధి చేయబడ్డ ఈ-కామర్స్ మార్కెట్‌ప్లేస్ ఫ్లిప్‌కార్ట్ ఇప్పుడు తమ వేదికపై వాయిస్ అసిస్టెంట్ సామర్థ్యంను పరిచయం చేసింది. తద్వారా వినియోగదారులకు ఈ-కామర్స్ ప్రయాణాన్ని మరింత సరళతరంగా మరియు మరింత సహజసిద్ధంగా మార్చింది. ఫ్లిప్‌కార్ట్ యొక్క గ్రోసరీ స్టోర్, సూపర్‌మార్ట్‌లలో పరిచయం చేసిన వాయిస్ అసిస్టెంట్, వినియోగదారులకు తమకు కావాల్సిన ఉత్పత్తులను సులభంగా కనుగొనేందుకు మరియు వాటిని అతి సులభంగా వాయిస్ కమాండ్స్ ద్వారా కొనుగోలు చేసేందుకు వీలు కల్పిస్తుంది. ఆంగ్లము మరియు హిందీతో ప్రారంభించి పలు భాషలలో ఈ వాయిస్ కమాండ్స్ అందుబాటులోకి రానున్నాయి.

*వాయిస్ అసిస్టెంట్ వెనుక ఉన్న సాంకేతికత*

వాయిస్ ఫస్ట్ సంభాషణ ఏఐ ప్లాట్‌ఫామ్‌ను ఫ్లిప్‌కార్ట్ యొక్క అంతర్గత సాంకేతిక బృందం నిర్మించింది. మాటలను గుర్తుపట్టడం, సహజసిద్ధంగా భాషను అర్థం చేసుకోవడం, మెషీన్ ట్రాన్స్‌లేషన్ మరియు భారతీయ భాషల కోసం టెక్ట్స్ నుంచి మాట్లాడటం కోసం దీనిని అభివృద్ధి చేసింది. ఈ పరిష్కారాలు విభిన్నమైన భాషలు అయినటువంటి హిందీ తదితర భాషలను సైతం అర్థం చేసుకునే సామర్థ్యం కలిగి ఉన్నాయి. అలాగే ఈ-కామర్స్ విభాగాలు, ఉత్పత్తులు, టాస్క్‌లు అయినటువంటి ఉత్పత్తుల కోసం వెదకడం, ఉత్పత్తి వివరాలను అర్థం చేసుకోవడం, ఆర్డర్‌ను ప్లేస్ చేయడం తదితర అంశాలను సైతం అర్థం చేసుకుంటుంది. దేశీయంగా అభివృద్ధి చేసిన ఏఐ ప్లాట్‌ఫామ్‌ను వినియోగదారులు మాట్లాడే భాషను స్వయం చాలకంగా గుర్తించే రీతిలో అభివృద్ధి చేశారు. ఇది వాస్తవ సమయంలో ట్రాన్స్‌స్క్రైబ్ , ట్రాన్స్‌లేట్, ట్రాన్సిటరేట్ చేయడంతో పాటుగా పలు భారతీయ భాషలలో షాపింగ్ సంబంధిత సంభాషణలను గుర్తించడంలోనూ సహాయపడుతుంది.

గత ఐదు నెలలుగా దేశంలోని పలు నగరాలు, పట్టణాలలో సవివరంగా ఎత్నోగ్రాఫిక్ అధ్యయనాన్ని ఫ్లిప్‌కార్ట్ చేపట్టడంతో పాటుగా కిరాణా కోసం వాయిస్ అసిస్టెంట్ అభివృద్ధికి దారితీసే అంతర్దృష్టులు మరియు అవకాశాలను సేకరించింది. ఈ పరిశోధన అత్యంత ఆసక్తికరమైన అంతర్దృష్టులను వినియోగదారుల నుంచి సేకరించింది. గొంతు ఉపయోగించి వినియోగదారులు వైవిధ్యమైన టాస్క్‌ను చేయాలనుకుంటున్నారు అదే

సమయంలో అత్యంత సులభంగా సేవలనూ పొందాలనుకుంటున్నారు. అందుచేతనే, ఫ్లిప్‌కార్ట్ తమ వాయిస్ అసిస్టెంట్, వినియోగదారుల కిరాణా షాపింగ్‌ను సమూలంగా మార్చగలదని, దానిని మరింత వ్యక్తిగతంగా మరియు సహజసిద్ధమైన అనుభవంగా మారుస్తుందని నమ్ముతుంది.

ఆంగ్లము మరియు హిందీ భాషలలోని కమాండ్స్‌లోని పలు వైవిధ్యతలను అర్థం చేసుకునే సామర్థ్యం కలిగి ఉండటంతో పాటుగా బహుళ భాషలను మిళితం చేసిన కమాండ్స్‌కు సైతం స్పందిస్తుంది. ఈ వాయిస్ అసిస్టెంట్ వినియోగదారులకు తమ గ్రోసరీ బాస్కెట్‌ను అతి సులభంగా అసిస్టెంట్‌తో షాప్ కీపర్‌తో మాట్లాడిన రీతిలో మాట్లాడటం ద్వారా నిర్మించవచ్చు.

కిరాణా సరుకులను కొనుగోలు చేసే వినియోగదారులకు నిర్థిష్టమైన ఉత్పత్తులను కొనుగోలు చేసే జ్ఞానం ఉంటుంది. ఫ్లిప్‌కార్ట్ యొక్క వాయిస్ అసిస్టెంట్ ఇప్పుడు యూజర్లు తమ గ్రోసరీ బాస్కెట్లను బహుళ ఉత్పత్తులతో వేగంగా మరియు సమర్థవంతంగా నింపేందుకు సహాయపడటంతో పాటుగా వారి ప్రయాణాన్ని క్లిష్టత లేకుండా మరియు సహజసిద్ధంగా మారుస్తుంది.

జయేంద్రన్ వేణుగోపాల్, చీఫ్ ప్రొడక్ట్ అండ్ టెక్నాలజీ ఆఫీసర్, ఫ్లిప్‌కార్ట్ మాట్లాడుతూ ''దేశీయంగా అభివృ ద్ధి చెందిన ఈ–కామర్స్ కంపెనీగా ఫ్లిప్‌కార్ట్ ఎల్లప్పుడూ భారతదేశపు మొట్టమొదటి ఆవిష్కరణలు చేయడంలో ముందుండటంతో పాటుగా భారతదేశంలో ఈ–కామర్స్‌ను స్వీకరించడంలో, సమస్యలను పరిష్కరించడంలో అత్యంత కీలకంగా వీడియో, వెర్నాక్యులర్, వాయిస్ ను అభివృద్ధి చేసింది. మా వీడియో మరియు వెర్నాక్యులర్ ఆఫరింగ్స్ కోసం అత్యున్నత స్వీకరణను మేము చూశాం. ఆ దిశగా మరో ముందడుగు ఈ–కామర్స్ కోసం వాయిస్ సామర్థ్యంను నిర్మించడం'' అని అన్నారు.

ఆయనే మాట్లాడుతూ ''ఫ్లిప్‌కార్ట్ వద్ద సాంకేతిక బృందం దేశవ్యాప్తంగా పర్యటించి కిరాణా కోసం వాయిస్ సామర్థ్యం ను నిర్మించడంలోని పలు సమస్యలను అర్థం చేసుకుని, భారతీయ భాషలలో వైవిధ్యతను గుర్తించి దానికనుగుణంగా స్పందించేలా దీనిని తీర్చిదిద్దడం జరిగింది. ఈ వాయిస్ అసిస్టెంట్ ఆవిష్కరించడమనేది పెరుగుతున్న స్వీకరణకు అనుగుణంగా ఉండటంతో పాటుగా వాయిస్ ఆధారిత ఆన్‌లైన్ కామర్స్ దిశగా వినియోగదారులకు సౌకర్యంగానూ ఉంటుంది'' అని అన్నారు.

మనీష్ కుమార్, ఎస్‌వీపీ –గ్రోసరీ అండ్ జనరల్ మర్చండైజ్ అండ్ ఫర్నిచర్, ఫ్లిప్‌కార్ట్ మాట్లాడుతూ ''వాయిస్ ఆధారిత షాపింగ్ సహజసిద్ధమైనది. మా వినియోగదారులకు అసలైన రీతిలో సంభాషణ అనుభవాలను, అత్యంత సహజసిద్ధమైన మార్గంలో అందించాలనుకుంటున్నాం. స్వదేశీయంగా అభివృద్ధి చేసిన మరియు కిరాణా కోసం మొట్టమొదటిసారిగా పరిచయం చేసిన కృత్రిమ మేథస్సు ఆధారిత వాయిస్ అసిస్టెంట్ , అత్యంత సులభమైన బాస్కెట్ నిర్మాణ అనుభవాలతో షాపింగ్‌ను సరళతరంగా వినియోగదారులకు మారుస్తుంది. భారతీయ ఈ–కామర్స్ వాణిజ్యంలో ఎక్కువగా చొచ్చుకుపోయిన విభాగాలలో ఒకటి గ్రోసరీ. అత్యంత వేగంగా వృద్ధి చెందే సామర్థ్యం కలిగి ఉండటంతో పాటుగా వినియోగదారులు స్వీకరణ పరంగా తగిన పరిష్కారాలనూ అందించనుంది. మా కిరాణా వ్యాపారం గత సంవత్సర కాలంలో గణనీయంగా వృ

ద్ధి చెందింది. మా వాయిస్ అసిస్టెంట్ సామర్థ్యంను పరిచయం చేయడానికి ఇది సరైన సమయంగా భావిస్తున్నాం'' అని అన్నారు.

వాయిస్ అసిస్టెంట్ ఫర్ గ్రోసరీ ప్రస్తుతం ఆంగ్లము, హిందీ వినియోగదారుల కోసం అందుబాటులో ఉంది. ఆండ్రాయిడ్ ఉపకరణాలపై ఫ్లిప్‌కార్ట్ మొబైల్ యాప్ కలిగిన వారు దీనిని వినియోగించుకోవచ్చు. తరువాత కాలంలో ఐఓఎస్ వినియోగదారులకు, వెబ్‌సైట్‌లోకి అందుబాటులోకి వస్తుంది. కిరాణా సరుకుల కోసం వాయిస్ అసిస్టెంట్ ఆవిష్కరించడమనేది వినియోగదారుల లక్ష్యిత పరిష్కారాలను అభివృద్ధి చేయడంలో పేరెన్నికగలన్న ఫ్లిప్‌కార్ట్ నుంచి దశాబ్ద కాలపు ఆవిష్కరణలకు ప్రతిరూపంగా నిలుస్తుంది.

*ఫ్లిప్‌కార్ట్ గురించి ః*

భారతదేశంలో అగ్రశ్రేణి డిజిటల్ కామర్స్ సంస్థలలో ఒకటి ఫ్లిప్‌కార్ట్. దీని గ్రూప్ కంపెనీలలో ఫ్లిప్‌కార్ట్, మింత్రా, జబాంగ్, ఫోన్‌పే భాగంగా ఉన్నాయి. 2007లో ప్రారంభమైన ఫ్లిప్‌కార్ట్, లక్షలాది మంది వినియోగదారులు, అమ్మకందారులు, చిరు వ్యాపారులను భారతదేశపు ఈ–కామర్స్ విప్లవంలో భాగంగా చేసింది. నమోదిత వినియోగదారుల సంఖ్య 200 మిలియన్లు మరియు 80కు పైగా విభాగాలలో 150 మిలియన్ ఉత్పత్తులను అందిస్తుంది. భారతదేశంలో ఈ–కామర్స్‌ను ప్రజాస్వామ్యీకరించాలనే ప్రయత్నంలో ప్రాప్యతను మెరుగుపరుస్తూనే అందుబాటు ధరలలో అందిస్తూ వినియోగదారులకు ఆనందాన్ని ఆనందిస్తుంది. ఈ పర్యావరణ వ్యవస్థలో లక్షలాది ఉద్యోగాలను సృష్టించడంతో పాటుగా ఓ తరపు వ్యవస్థాపకులకు సాధికారితను అందిస్తుంది. ఈ పరిశ్రమలో ఎన్నో మొట్టమొదటి ఆవిష్కరణలను చేసేందుకు ఎంఎస్‌ఎంఈలు మాకు అవకాశం కల్పించారు. క్యాష్ ఆన్ డెలివరీ, నో కాస్ట్ ఈఎంఐ, ఈజీ రిటర్న్స్ వంటి వినియోగదారులకు అనుకూలమైన సేవల ద్వారా ఆన్‌లైన్ షాపింగ్‌ను మరింత అందుబాటులోకి లక్షలాది మంది భారతీయులకు ఫ్లిప్‌కార్ట్ తీసుకువచ్చింది. మింత్రా మరియు జబాంగ్‌లతో కలిసి, ఆన్‌లైన్ ఫ్యాషన్ మార్కెట్‌లో సుప్రసిద్ధ స్థానంలో ఉండటంతో పాటుగా భారతదేశపు అత్యంత వేగంగా వృద్ధి చెందుతున్న డిజిటల్ చెల్లింపుల ప్లాట్‌ఫామ్ ఫోన్‌పేతో ఫ్లిప్‌కార్ట్ గ్రూప్ ఇప్పుడు సాంకేతికతతో భారతదేశంలో వాణిజ్యంను మార్చడానికి ప్రయత్నిస్తుంది.

For more details contact media@flipkart.com .